ఘనంగా మాజీ ఎంపీ నామా జన్మదిన వేడుకలు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సేవా కార్యక్రమాలు

కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్జేసీ కృష్ణ

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో పూజలు చేశారు. ఖమ్మం జూబ్లీపురలోని నామా క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ నామా నిస్వార్థ సేవకుడని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

- నమస్తే నెట్‌వర్క్

క్రియేటివ్‌లో ఓరాటర్స్ డే వేడుకలు

మాట్లాడుతున్న కరస్పాండెంట్ బిజ్జాల కమలాకర్

ఖమ్మం అర్బన్, మార్చి 15 : ఖమ్మం నగరంలోని క్రియేటివ్ హైస్కూల్‌లో ఓరాటర్స్ డే(ఇంగ్లిష్) వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు మాట్లాడుతూ ఉన్నతమైన, ప్రణాళికబద్ధమైన విద్యను అందించడంలో క్రియేటివ్ ముందుంటుందన్నారు. విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరాలంటే ఎంతో కృషి అవసరమన్నారు. ఇంగ్లిష్‌పై మంచి పట్టు సాధించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఇంగ్లిష్ పాటలకు నృత్యాలు చేసి విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బిజ్జాల కమలాకర్, డైరెక్టర్ బిజ్జాల కౌషిక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యూవిజన్‌లో స్పోర్ట్స్ డే వేడుకలు

విద్యార్థులతో అకడమిక్ డైరెక్టర్ కార్తీక్

ఖమ్మం అర్బన్, మార్చి 15 : ఖమ్మం నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో శనివారం న్యూవిజన్ స్పోర్ట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. డీఎంహెచ్‌వో కళావతిబాయి, గుండె వైద్యనిపుణుడు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ... క్రీడలతో విద్యార్థుల్లో శారీరక మానసిక ధృఢత్వం పెరుగుతుందన్నారు. చదువుతోపాటు క్రీడలు అవసరమన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ కార్తీక్, డైరెక్టర్ పీ.స్ఫూర్తి, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

సింగరేణి ఓసీ పర్యావరణ కాలుష్యాన్ని శాసనమండలిలో ప్రస్తావించిన ఎమ్మెల్సీ తాతా మధు

సత్తుపల్లిటౌన్, మార్చి 15: సత్తుపల్లి నియోజకవర్గంలో రైతులు, ప్రజలకు సింగరేణి ఓపెన్ కాస్ట్ వల్ల ఆనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని నిరసన వ్యక్తం చేసినా ప్రభుత్వం స్పందించడం లేదని తన సమస్యపై పోరాటం చేయాలని మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఎమ్మెల్సీ తాతా మధును కోరారు. శాసనమండలిలో కాలుష్య విషయాన్ని ప్రస్తావించి ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లి నియోజకవర్గ సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించినందుకు మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాజీఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌కు ఫోన్ చేసి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తుపల్లిటౌన్, మార్చి15: సత్తుపల్లి 33/11 కే.వీ. సబ్‌స్టేషన్ మెయింటనెన్స్ నిమిత్తం ఆదివారం ఉదయం 8: 00 నుంచి 9: 00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వెంగళరావునగర్, ద్వారకాపురికాలనీ, పోస్టాఫీస్‌రోడ్డు, లలితకుమారి హాస్పిటల్‌రోడ్డు, కల్పతరువురోడ్డు, అవని వెంచర్స్‌లో విద్యుత్ నిలిపివేస్తామని పేర్కొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME
I, REDDYMALLA UPENDER S/o. REDDIMALLA NAGESWAR RAO (OLD NAME) R/O.H.No.1-34, Chegomma Village, Main Road, Kusumanchi Mandal, Khammam Dist. Hereby changed my Father name as REDDYMALLA NAGESWARA RAO (NEW NAME) for all purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతిఒక్కరూ వినియోగదారుల హక్కుల గురించి తెలుసుకోవాలి

కొణిజర్ల, మార్చి 14: ప్రతి వినియోగదారుడికి ఉండే హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పలువురు వక్తలు సూచించారు. మండలంలోని తనికెళ్లలోగల గిరిజన మహిళా డిగ్రీ సంక్షేమ కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్, పోస్టర్ ప్రజంటేషన్, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ.రజిత, వైస్‌ప్రిన్సిపాల్ ఎం.నవ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఐశ్వర్య, ఈజీసీ కోఆర్డినేటర్ రజిని, ఎగ్జామినేషన్ బ్రాంచ్ ఇన్‌చార్జి రాజేశ్వరి, ఎం.విద్యశ్రీ, శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలి

- నిర్విరామ కృషితోనే ఉత్తమ ఫలితాలు
- తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఆంగ్లం మాట్లాడాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

విద్యార్థుల మధ్య ఇంగ్లిష్ సంభాషణను వీక్షిస్తున్న కలెక్టర్, మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

కొణిజర్ల, మార్చి 14: విద్యార్థులు అంగ్లంపై పట్టు సాధించాలని, ఆంగ్లంపై ఉన్నా భయాన్ని పోగొట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సూచించారు. శనివారం మండలంలోని పెద్దమునగాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 'వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లిష్' అనే అంశం పై నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత పాఠశాలలో 'వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లిష్' కార్యక్రమం ప్రారంభించామని, మూడు నెలల కాలంలోనే విద్యార్థుల్లో గొప్ప మార్పు రావడం గర్వంగా ఉందన్నారు. నిర్విరామ కృషితోనే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి విద్యార్థులంతా ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లం మాట్లాడే విధంగా విద్యార్థులను తయారు చేయాలనే లక్ష్యంతో కార్యక్రమం రూపొందించామన్నారు. చిన్నతనంలో పాఠశాలల్లో గ్రామర్‌తో ఇంగ్లిష్ నేర్పి ఇంగ్లిష్‌పై ఉన్న భయాన్ని తొలగించేలా చర్యలు చేపట్టామన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు బాగా పని చేస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలంతా మన పిల్లలు అనే ధృక్పథంతో జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయులు, జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. తల్లిదండ్రులకు వివిధ కారణాల వల్ల చదివే అవకాశం లభించలేదని, పిల్లలు పెద్ద స్థాయిలో ఉండాలని ఆశించి తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారని, పిల్లలు బాగా చదువుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. పోలీసు, టీచర్, డాక్టర్, శాస్త్రవేత్త, కలెక్టర్ వంటి గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్వల్ప కాలంలోనే ఏదీ సాధించలేమని, పట్టుదలతో దీర్ఘకాలం చదివితే ఫలితాలు వాటంతట అవే వస్తాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పాఠశాలలకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, వసతులపై తల్లిదండ్రులతో చర్చించారు. కార్యక్రమంలో డీఈవో సోమశేఖరశర్మ, ఎంఈవో డీ.అబ్రహ్మం, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కే.రవికుమార్, హెచ్ఎం కృష్ణయ్య, ఇన్‌చార్జి తహసీల్దార్ జీ.రాము, ఇంగ్లిష్ ఉపాధ్యాయులు ఎస్.శ్రీదేవి, వీ.పద్మ, ఎన్‌జీవో, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం జయంతి వేడుకలు

మామిళ్లగూడెం, మార్చి 15 : కులాన్నే కుల వ్యతిరేక అస్త్రంగా మలిచి రాజ్యాధికారాన్ని సాధించిన పెట్టిన మహనీయుడు కాన్షీరాం అని బహుజన్ సమాజ్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర సాహు అన్నారు. శనివారం కాన్షీరాం 91వ జయంతి వేడుకలు స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. దేశంలో బడుగు బలహీన వర్గాలకు పొలిటికల్ పవర్ చూపించిన సామాజిక శాస్త్రవేత్త అని అన్నారు. కార్యక్రమంలో మిర్యాల నాగరాజు, కృష్ణ, విజయ్‌కుమార్, ఉపేందర్, రమేష్, వంశీ, నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు. జిల్లా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆర్ఎండ్‌బీ అధితిగృహం వద్ద ఉన్న పూలే ప్రాంగణంలో కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బసవయ్య, గురుమూర్తి, సత్యం, రాజ్‌కుమార్, రామారావు, రవి పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఖమ్మం అర్బన్, మార్చి 15 : తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు సంబంధించి ఏప్రిల్ 20వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని డీఈవో సోమశేఖరశర్మ, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 20నుంచి 26వ తేదీ వరకు రోజుకు రెండు సెషన్స్‌లో జరుగుతాయని పేర్కొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

పెనుబల్లి, మార్చి14: మండలంలోని వీఎం.బంజర శ్రీరాజసాయి మందిరం ఆధ్వర్యంలో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వారు ఆదివారం వీఎం.బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపునకు వచ్చిన వారికి, వారి కు టుంబ సభ్యులకు రూ.800 విలువ గల ఫ్యామిలీ కూపన్ ఉచితంగా ఇస్తామని పేర్కొన్నారు.

మాదిగలను మోసం చేసిన ముఖ్యమంత్రి

పెనుబల్లి: దీక్షలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొణిజర్ల, మార్చి 14: మాదిగలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేశాడని వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు బానోత్ సైదులు, కృష్ణ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు చాట్ల భాస్కర్‌రావు, కొర్లకంటి రవికుమార్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షలో భాగంగా 5వ రోజు దీక్షకు వికలాంగుల సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలతో పెట్టుకుంటే తన సీఎం పదవికి ముప్పు వస్తుందని పిరికివాడిలా భయపడి తనకు అన్ని విధాలుగా అండగా ఉన్న రాజకీయ ఎదుగులకు భిక్ష పెట్టిన మాదిగ జాతిని రేవంత్‌రెడ్డి మోసం చేశాడని అన్నారు. మాదిగ జాతికి న్యాయం చేస్తానని నిండు శాసనసభలో మాట్లాడి దానిని విస్మరించి దగాకోరుగా మారారన్నారు. కార్యక్రమలో సంఘం నాయకులు గొడ్డుగర్ల శ్రీను, చాట్ల చెన్నేష్ మాదిగ, మంద రవి, తొగరం సంజీవరావు, తగరం ప్రభాకర్, బోరా సుధాకర్ పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేస్తున్న పాలకులు

పెనుబల్లి, మార్చి15: మండలంలోని వీఎం.బంజర గ్రామంలోని గాంధీబొమ్మెసెంటర్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేనిరాహార దీక్షలు శనివారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఎస్పీ జాతీయ నాయకుడు కొలికపోగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మొదటి నుంచి తనకు అన్ని విధాలుగా అండగా ఉండి రాజకీయంగా ఎదగడానికి సహకరించిన మాదిగజాతిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మోసం చేశారన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, కోట ప్రసాద్, మరకాల మధు, మరకాల వెంకటేశ్వరరావు, తేళ్లూరి ఆంజనేయులు, కొలికపోగు ప్రభు, చావల వెంకటేశ్వర్లు, శ్రీను, కంచెపోగు నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

ఎస్సీవర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

బోనకల్లు, మార్చి 14: బోనకల్లు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ చేపట్టిన దీక్షలు శనివారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చిలకా నాగరాజు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ నియామకాల ఫలితాలు ప్రకటించిందని, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే వర్గీకరణతో కూడిన నియామకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు, మండల అధ్యక్షుడు బలవంతపు నర్సింహారావు, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు తోట పల్లి చిన్నసైదులు, మంద అశోక్, మరికంటి గంగాధర్, మాగి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకూ నీరు అందేలా చూడాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

చెరువును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ముదిగొండ, మార్చి 15: చివరి ఆయకట్టు రైతుకూ సాగునీరు అందేలా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మండలంలోని కమలాపురం గ్రామాన్ని శుక్రవారం సందర్శించి సాగర్ కాలువలు, చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలు చివరి దశకు వచ్చినందున రైతులకు నీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమయంలో నీరు సరిగా అందకపోతే రైతు శ్రమ వృథాగా పోతుందని పేర్కొన్నారు. కాలవ నీరు ఎప్పుడు విడుదల చేసే వివరాలు రైతులకు ఎప్పటికప్పుడు తెలపాలని అన్నారు. అనంతరం గ్రామంలోని అంకమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ స్వామి, డీటీ లక్ష్మి, ఆర్ఐ ప్రసన్నకుమార్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేస్తున్న సేవాసమితి బాధ్యులు

ఖమ్మం రూరల్, మార్చి 15: స్థంబాద్రి సేవాసమితి(ఖమ్మం) ఆధ్వర్యంలో పోట్ల విజయకుమారి జ్ఞాపకార్థం మండలంలోని మంగళగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రిని సేవాసమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనారాయణ శనివారం అందజేశారు. హెచ్ఎం బీ శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తూములూరి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి, కన్నవారి, చదువు నేర్పిన గురువుల కలలను నిజం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు పెనుగొండ సాయికుమార్, దేవరశెట్టి రామారావు, సూరికాటి మల్లేషం, సుంకర ఎల్లారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

విద్యార్థులతో దాత, ఉపాధ్యాయులు

కారేపల్లి,మార్చి 15: మండలంలోని పేరుపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న టెన్త్ విద్యార్థులకు జ్యోతిర్మయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష సామగ్రిని సంస్థ వ్యవస్థాపకురాలు గుగులోత్ జ్యోతిర్మయి అందజేశారు. అదేవిధంగా ఒకరోజు అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు అజ్మీర వీరు నాయక్, రాములు, దేశ్య, రాంబాయి, ఫౌండేషన్ సభ్యులు నవీన్, రమ, హరీశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగయ్యను పరామర్శించిన కందాళ

నాగయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి, మార్చి 15: మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన బవిరిశెట్టి పెద్దనాగయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శనివారం రాజుపేట వెళ్లి పెద్దనాగయ్యను పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కందాళ వెంట కల్లూరుగూడెం సహకార సంఘం అధ్యక్షుడు వాసంశెట్టి వెంక టేశ్వర్లు, పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య ఉన్నారు.

ఏదులాపురం మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసరెడ్డి

ఖమ్మంరూరల్, మార్చి 15 : ఖమ్మంరూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్‌గా ఆళ్ల శ్రీనివాసరెడ్డి నియామకమయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు శనివారం వెలువడ్డాయి. ప్రస్తుతం ఖమ్మం కార్పొరేషన్ వైస్ కమిషనర్‌గా ఉన్న షఫీ ఉల్లా ఏదులాపురం మున్సిపాలిటీకి ఇన్‌చార్జి కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయి కమిషనర్ ఏర్పాటులో భాగంగా గతంలో ఇదే మండలంలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించిన శ్రీనివాసరెడ్డికి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

జేఎల్ ఫలితాల్లో రంజిత్ ప్రతిభ

వైరాటౌన్, మార్చి15: ఇటీవల ప్రకటించిన జూనియర్ లెక్చరర్ పోస్టుల ఫలితాల్లో వైరా మున్సిపాలిటీలో పనిచేస్తున్న జవాన్ గజ్జల శ్రీను, సుజాత దంపతుల కుమారుడు గజ్జల రంజిత్ మ్యాథ్స్‌లో జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యాడు. రంజిత్ కల్లూరులో అధ్యాపకుడిగా జాయిన్ అయ్యాడు. పది, ఇంటర్ వైరాలోని మధు విద్యాలయంలో, డిగ్రీ హైదరాబాద్ నిజాం కళాశాల, పీజీ నల్గొండలోని మహాత్మాగాంధి యూనివర్శిటీలో చదివాడు. మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాడు.

కొణిజర్లలో..

కొణిజర్ల, మార్చి15: ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో మల్టీజోనల్ లెవెల్‌లో 16వ ర్యాంకు సాధించి ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా నియమితులయ్యారు. రామారావు పదోతరగతి వరకు కొణిజర్ల సమత స్కూల్‌లో, ఇంటర్ ఎక్స్‌లెంట్ కళాశాల ఖమ్మంలో, డిగ్రీ డీఆర్ఎస్ కళాశాల ఖమ్మం, పీజీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. ఇప్పటికే గత సంవత్సరం గురుకులాల్లో వెల్లడైన ఫలితాలు డీఎల్‌గా, మార్చి 12న జూనియర్ లెక్చరర్‌గా ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు.

ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు

ఖమ్మం, మార్చి 15 : ఖమ్మం నగరం రమణగుట్టలోని సెయింట్ ఫ్రాన్సిస్ చర్చిలో క్రైస్తవుల లెంట్ డేస్‌లో భాగంగా శనివారం ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి విశ్వాసులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సెయింట్ ఫ్రాన్సిస్ చర్చ్ విచారణ గురువు నరిశెట్టి గోవా శౌరయ్య ఆధ్వర్యంలో జరిగిన ప్రార్థనల్లో ఫాదర్ అజయ్, ఫాదర్ కిరణ్ దైవ సందేశాన్ని అందించారు.

పంటలను పరిశీలించిన అధికారులు

వైరాటౌన్, మార్చి 15: మండలంలోని అష్ణగుర్తి, రెబ్బవరం, తాటిపూడి గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధికారి డీ.పుల్లయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో వేసిన పంటల పరిశీలించారు. వారబంధి ద్వారా నీరు విడుదలవుతున్నందున ఆయా తేదీలకు అనుగుణంగా రైతులు పంటలకు నీరు పొదుపుగా వాడాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరస్వతి, మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్, ఇరిగేషన్ ఏఈ హరికృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటనర్సయ్య, రాజేశ్, పంచాయతీ సెక్రటరీలు, రైతులు పాల్గొన్నారు.

సింగరేణి సీఎండీని కలిసిన ఎమ్మెల్యే

సింగరేణి సీఎండీకి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్, మార్చి 14: సత్తుపల్లి సింగరేణి ప్రభావ సమస్యలపై సింగరేణి సీఎండీని శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి కలిశారు. కిష్టారం గ్రామ ప్రజలు సమస్యలు, సైలోబంకర్ వల్ల వచ్చే కాలుష్యం వల్ల గ్రామంలో మరణించిన వారి గురించి, బాంబ్ బ్లాస్టింగ్ వల్ల కిష్టారం గ్రామంలో ఇల్లు ధ్వంసమైన సమస్యలపై వినతి పత్రం అందజేశారు. సింగరేణి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

డీసీసీబీ ప్యానల్ అడ్వకేట్‌గా రామనర్సింహారావు

సత్తుపల్లిటౌన్, మార్చి14: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) ఖమ్మం ప్యానల్ అడ్వకేట్‌గా పెద్దబోయిన రామనర్సింహారావును నియమిస్తూ డీసీసీబీ ముఖ్యనిర్వహణాధికారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. డీసీసీబీ బ్రాంచీల ద్వారా అన్ని రకాల మార్టిగేజ్ రుణాలకు ప్యానల్ అడ్వకేట్ ద్వారా లీగల్ ఒపీనియన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రామనర్సింహారావు నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా రామనర్సింహారావు ఎమ్మెల్యే మట్టా రాగమయి, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలి

మాట్లాడుతున్న బొంతు రాంబాబు

మధిర, మార్చి 15: జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన రైతు సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. మొక్కజొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు మొక్కజొన్నలకు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. దళారుల చేతుల్లో రైతాంగం పడకుండా గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఈ వేసవిలో సాగులో ఉన్న మొక్కజొన్న పంటకు చివరి తడులకు నీళ్లు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని చివరి భూముల వరకు సాగునీరు అందించాలన్నారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు మందా సైదులు, పాపినేని రామ నరసయ్య, తేలప్రోలు రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఖబరస్థాన్‌కు ప్రత్యామ్నాయ దారి

మాట్లాడుతున్న కమిషనర్ వేణు

వైరాటౌన్, మార్చి 15: మండలంలోని బ్రాహ్మణపల్లి చేపలకాలనీ వద్ద ఉన్న ఖబరస్థాన్‌కు వెళ్లేందుకు ఊరు మధ్య నుంచి ఖబరస్థాన్ కాంపౌండ్ వాల్‌కు గేట్లు ఏర్పాటు చేసుకున్నారు. ఊరు మధ్య నుంచి ఖబరస్థాన్‌కు భౌతికకాయాన్ని తీసుకువెళ్లడాన్ని స్థానిక ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సీపీఎ